# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :333 (కాంప్లిమెంటరీ కాపీ) సోమవారం 12 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition


## అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ

ప్రజా గొంతుక డెస్క్



అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్ ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు.

ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటేడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు సంబంధించి హైదారాబాద్లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.

## వయనాడ్ బాధితులకు హీరో ధనుష్ విరాళం

ప్రజా గొంతుక డెస్క్



కేరళలోని వయనాడ్ బాధితుల కోసం సినీతారలు ముందుకొస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ ఇండస్ట్రీలకు చెందిన పలువురు తారలు వయనాడ్ బాధితుల కోసం భారీగా విరాళాలు అందించారు. మెగాస్టార్ చిరంజీవి, ప్రభాస్, రామ్ చరణ్, మోహన్ లాల్, మమ్ముట్టి, దుల్కర్ సల్మాన్ వంటి స్టార్స్ పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేశారు. అలాగే పలువురు సీనియర్ హీరోయిన్స్ కూడా భారీగా విరాళం అందించారు. తాజాగా కోలీవుడ్ హీరో ధనుష్ సైతం వయనాడ్ బాధితుల కోసం ముందుకు వచ్చారు. ఆదివారం కేరళ సిఎం రిలీఫ్ ఫండ్కు రూ. 25 లక్షలు విరాళంగా అందించారు. దీంతో ధనుష్ మంచి మనసుపై ప్రశంసలు కురిపిస్తున్నారు ఫ్యాన్స్.

## నాన్నా.. ఎలాగైనా నన్ను కాపాడు'

### తండ్రితో బాలిక చివరి మాటలు!

ప్రజా గొంతుక డెస్క్



రాష్ట్రంలో విజృంభిస్తున్న విష జ్వరాలకు మరో బాలిక మృత్యువాత పడింది. హాస్టల్లో చదువుకుంటున్న ఓ టెన్త్ విద్యార్థిని తీవ్ర జ్వరంతో ప్రాణాలతో పోరాడిన విధానం ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టిస్తుంది. 'నాన్నా.. నన్నెలాగైనా కాపాడు' తండ్రితో పలికిన చివరి మాటలు కన్నపేగును మెలిపెట్టాయి. ఆ తండ్రి కూతురిపి బతికించుకోవడానికి సర్వశక్తులా ఒడ్డాడు. కానీ అంతలోనే ఆయువు తీసి కడుపుకోత మిగిల్చింది..కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గుండాయిపేటరే చెందిన జాడె కిశోర్, సురేఖ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కుమార్తె పూజ (16) ఆసిఫాబాద్లోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల వసతిగృహంలో ఉంటూ పదో తరగతి చదువుతుంది. హాస్టల్ జ్వరం రావడంతో గత శనివారం తండ్రికి ఫోన్ చేసి.. 'నాన్నా జ్వరమొచ్చింది.చేతనైతలేదు. కాళ్లు చేతులు గుంజుతున్నయ్. ఇంటికి తీసుకుపో'అని చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఇంటికి తీసుకెళ్లారు. స్థానిక ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించినా జ్వరం తగ్గకపోగా శుక్రవారం సాయంత్రానికి మరింత ఎక్కువైంది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటీన మహారాష్ట్రలోని చంద్రాపూర్లో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. శనివారం మధ్యాహ్నం పరిస్థితి మరింత విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్కు అంబులెన్స్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మార్గం మధ్యలో పూజ తన తండ్రి చేయి పట్టుకొని తనను కాపాడాలని కోరింది. ఏమీ కాదని తండ్రి ధైర్యం చెప్పాడు. కానీ కాసేపటికే పూజ మరణించింది. పూజ మరణంతో విషాదఛాయలు అలుముకున్నాయి

## తెలంగాణలోప్రతి ఇంటిపై జాతీయ జెండా, ఎగరేయాలి

ప్రజా గొంతుక డెస్క్



ఇండిపెండెన్స్ డే సందర్భంగా తెలంగాణలోప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురేవాయాలని కేంద్రమంత్రి కిషన్రెడ్డి కోరారు. హైదరాబాద్ లోని రాంనగర్ చౌరస్తాలో తిరంగా ర్యాలీని కిషన్రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.'జెండా పండుగ ప్రారంభమైంది. గత మూడు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జెండా పండుగను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం. హర్ ఘర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటిపై జాతీయపతాకాన్ని ఎగరవేయాలని ప్రధాని పిలుపునిచ్చారు.భారతీయ జనతా యువమోర్చ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీని తిరంగా యాత్రను నిర్వహిస్తాం. గత ఆగస్టు 15న సుమారు 23 కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మళ్లీ ఈసారి అదే స్ఫూర్తిని కొనసాగించాలని ప్రధాని పిలుపునిచ్చారు'అని కిషన్రెడ్డి తెలిపారు.

## ఆగస్టు 15న 2 లక్షల రుణమాఫీ

ప్రజా గొంతుక డెస్క్



భద్రాద్రి సీతారామ ప్రాజెక్టు 2, 3 లిఫ్ట్ ఇరిగేషన్లనుసీఎం రేవంత్రెడ్డి పంద్రాగస్టున ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్డి పరిశీలించారు. అనంతరం పంప్ హౌస్ ట్రయల్ రన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటిస్తామన్నారు. ఏటా 6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. 2026 ఆగస్టు 15 నాటికి ఆయకట్టులోని ప్రతి ఎకరానికి నీరిస్తామని చెప్పారు.రీడిజైన్ పేరుతో గత పాలకులు రూ.8 వేల కోట్లు వృథా చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంప్ హౌస్ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్వరగా పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి ట్రంక్ పనుల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలని చెప్పారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి జలాలు వస్తాయని వివరించారు.

## ఏపీ హెూంమంత్రి కి తప్పిన ప్రమాదం

ప్రజా గొంతుక డెస్క్

ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనితకు ప్రమాదం తప్పింది. బైక్ను తప్పించే క్రమంలో మంత్రి ఎస్కార్ట్ వాహన డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేశారు. దీంతో ఆ వాహనాన్ని మంత్రి ప్రయాణిస్తున్న కారు వెనుకనుంచి ఢీకొట్టింది. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం కైకరం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. విజయవాడ నుంచి పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం అలంపురం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మంత్రి కారు, ఎస్కార్ట్ వాహనం స్వల్పంగా దెబ్బతిన్నాయి. అనంతరం అనిత మరో వాహనంలో వెళ్లారు.



# బిజెపి కార్యకర్తల సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్ నాయకత్వంలో,దమ్మపేట మండల అధ్యక్షుడు లక్కకుల ప్రశాంత్ ఆధ్వర్యంలో దమ్మపేట మండల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా మాట్లాడుతు ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ చేయాలి .బిజెపి మండల కార్యకర్తలు అందరు కార్యక్రమంలో భాగస్వాములు కావాలి.యువమోర్చా,మహిళా మోర్చా ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ లు, ప్రదర్శనలు నిర్వహించాలి.మండల నాయకులు,బూత్ అధ్యక్షులు కలిసి బూత్ లెవల్ సమావేశాలు నిర్వహించిలి.స్వాతంత్ర సమరయోధులు విగ్రహాలకు పూలమాలలుతో నివాళు లు అర్పించాలి. ప్రతి ఇంటి మీద అగస్టు 15 వ తేదీ నాడు మన మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేయాలి.అందు కోసం అందరూ కృషి చేయాలని వివరించారు.ఈ సమావేశంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొలిగిపోగు ముసలయ్య,అశ్వరావుపేట నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ గొట్టుపల్లి దుర్గా శ్రీనివాస్.మండల ప్రధాన కార్యదర్శి రూప నాగరాజు,కృష్ణవేణి, సీనియర్ నాయకులు పసుమర్తి పుల్లారావు,నారపోగు నాగరాజు, విశ్వేశ్వరావు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కార్గో సర్వీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

గ్రామ బస్సు ఆపిసర్ జిల్లెల చంద్రయ్య,ఇంచార్జి విశ్వనాథ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ ఆదేశాల అనుసారంగా గ్రామ బస్సు ఆపిసర్ జిల్లెల చంద్రయ్య,ఇంచార్జి విశ్వనాథ్ ఆధ్వర్యంలో నూతన కార్గో సర్వీస్ సెంటర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ పరిగి డిపో సేవలను ముజాహిద్ పూర్ గ్రామ ప్రజలుఈ కార్గో సర్వీస్ సెంటర్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జిల్లా నాయకులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రభూపాల్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిఎస్. ఆంజనేయులు పాల్గొని వారి చేతులా మీదుగా ఈ కార్గో సర్వీస్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోమాల అనంతయ్య,శామ్ రావు,అరవింద్, వెంకటయ్య,పులింగ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షార్పొద్దీన్,యువజన అధ్యక్షులు ఉప్పు సోమలింగం, గుండా బాలకృష్ణ, వేముల రాములు, బోయిని కృష్ణయ్య, వసంత్,గుండా రాజు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# “లిటిల్ సోల్జర్స్ కిడ్స్” ఫోటో స్టూడియో ప్రారంభించిన ఎమ్మెల్యే...



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ నందు ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన “లిటిల్ సోల్జర్స్ కిడ్స్ ఫోటో స్టూడియో” ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ “జీవితంలోని మధురస్మృతులను పది కాలాలపాటు పదిలంగా ఉంచేది ఫోటోగ్రఫీ” అని అన్నారు. అందులో పిల్లల కోసం వినూత్న సెట్టింగులను ఏర్పాటు చేస్తూ చేసే ఫోటోగ్రఫీ కొత్త ట్రెండ్ ను సృష్టించింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, సత్యనారాయణ యాదవ్, నజీర్, కిరణ్ యాదవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సుంకిశాల సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలి




సిపిఐఎం పరిశీలన బృందం సందర్శన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం//నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం సుంకిశాల ప్రాజెక్టు సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలని,అందుకు బాధ్యులైన వారిపై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ పడిపోయిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు.నిర్మాణం చేస్తున్న మెగా ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ కాల పరిమితిలో నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఈ ప్రాజెక్టుపై జరుగుతున్న పనులను పర్యవేక్షించడం లేదన్నారు. కూలిపోయిన సమయంలో పనిచేసే వాళు ్ళ లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదన్నారు. పర్వేదుల నుండి సుంకిశాల ప్రాజెక్టు వరకు రోడ్డు అధ్వానంగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు కూడా చేయలేదని చెప్పారు. నిర్మాణం చేస్తున్న సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, వరదలు పైనుండి వస్తున్నప్పుడు సిమెంటు పనులు చేయడం, సరిగా క్యూరింగ్ కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ పెట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐఎం ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బండా శ్రీశైలం,కూన్ రెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పి నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, షేక్ బషీర్, పోలే సత్యనారాయణ, దుబ్బ రామచంద్రం, బాపు రెడ్డి తదితరులు ఉన్నారు.

# మృతి చెందిన యువకుని కుటుంబానికి నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూర్మండల కేంద్రానికి చెందిన యాట వేణు (35) అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడం తో నేతాజీ యువజన మండలి సభ్యుల సహకారంతో సమకూర్చిన 15000 రూపాయల ఆర్థిక సహాయాని మృతుని తల్లి జయమ్మ కు అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ,మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్,సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ,దామోదర్ రెడ్డి,తవిటి రాజు,ఎలగందుల మహేష్,చిత్తర్ల అనిల్,యాస మహేందర్ రెడ్డి,గుండెగాని కిరణ్,యాస సుభాష్ రెడ్డి కూరెళ్ల వినయ్ నాతి మల్లికార్జున్,గడ్డం సతీష్ గౌడ్ ,అఖిల్ శివాజీ వినయ్ భరత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ పునర్నిర్మాణ ప్రదాత సంజీవ రెడ్డి కి కృతజ్ఞతలు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండల కేంద్ర%శీ% లో ఇందిరానగర్ కాలనీ అంగడి వాటర్ ప్లాంట్ మెమ్రీన్ పరికరం పాడైపోవడం వలన కొద్ది రోజులుగా నీటి సరఫరా బంద్ కావడంతో సమస్యను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి 50,000 రు.ల విలువైన మెమ్రీన్ పరికరం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారికి ఆత్మకూర్ పట్టణ ప్రజల తరుపున ముఖ్యంగా ఇందిరానగర్ ప్రజల తరుపున వారికి ప్రత్యేక కృత్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్,వేముల నరసింగరావు ,నాగం మల్లారెడ్డి,వేముల నరసింహ,వాటర్ మెన్ నోముల క్రిష్ణమూర్తి, విద్యాసాగర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు...

# నూతన రోడ్డు ను ప్రారంభించిన కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి బృందావన్ కాలనీ,ఎం.ఎన్ రెడ్డి నగర్,ఆర్యసమాజ్ వద్ద నూతనంగా మంజూరు అయిన నిర్మించబడ్డ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రోడ్ ని ప్రారంభించిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో అశోక్ గౌడ్, మేక ఉమా, సురేందర్ రెడ్డి, ఝాన్సీ, ప్రభాకర్ రెడ్డి, చక్రి, నాగేశ్వర్ రావు, విశ్వరుపా చారీ, నవీన్ రెడ్డి, మన్మధ్ రెడ్డి, తక్ధీర్, మేక ఉమా, కృష్ణ మూర్తి, కూన మహేష్ గౌడ్, మానస్, మహేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా అంతరాయమునకు.ప్రజలు సహకరించగలరు ఎ.బాలు,ఎ.ఇ,హాలియా విద్యుత్ శాఖ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నాగార్జునసాగర్ నియోజకవర్గం //హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం అనుముల పరిధిలో రేపు అనగా సోమవారం తేదీ:12/08/2024 నాడు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు హాలియా సబ్ స్టేషన్ నందు అనుముల ఫీడర్ బ్రేకర్ మార్పిడి ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున అనుముల, అనుముల వారి గూడెం, ఈశ్వర్ నగర్ గ్రామాలకు.సప్లై నిలిపివేయబడును. కాబట్టి ఇట్టి అంతరాయమునకు పై గ్రామాల పరిధిలో ఉన్న విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు మరియు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించి మీకుకలిగిన అంతరాయమునకు సహకరించగలరని మనవి.

# అనుముల మండలం పరిధిలో సోమవారం ఐదు గంటలు కరెంట్ నిలిపివేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం



నల్గొండ నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం లో సోమవారం తేదీ:12ఆగస్టు 2024 నాడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హాలియా సబ్ స్టేషన్ నందు అనుముల ఫీడర్ బ్రేకర్ మార్పిడి ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున అనుముల, అనుముల వారి గూడెం, ఈశ్వర్ నగర్ గ్రామాలకు సప్లై నిలిపివేయబడును. కాబట్టి ఇట్టి అంతరాయమునకు పై గ్రామాల పరిధిలో ఉన్న విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు మరియు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించి మీకు కలిగిన అంతరాయమునకు సహకరించగలరని మనవి.ఎ.బాలు ఎ.ఇ, హాలియా విద్యుత్ శాఖ.

# దూవూప్ ఇంటీరియర్ డిజైనర్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే...

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని హై టెన్షన్ లైన్ లో రమేష్,సకృదేవ్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన “దూవుప్” ఇంటీరియర్ డిజైన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ చేపట్టిన ఇంటి నిర్మాణానికి మరింత అందాన్ని ఇచ్చేది ఇంటీరియర్ డిజైనర్లు అని, నేటి రోజుల్లో ఇంటీరియర్ డిజైన్ అనేది వ్యాపార రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, కుంటి మల్లేష్, పులి మహేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కామ్రేడ్ గవరాజు రాములు మనవరాలు కామ్రేడ్ గవరాజు నాగరాజు కుమార్తె అయిన పల్లవి ఓణీల వేడుకోలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదిస్తున్న నాయకులు ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు( గ్రామీణ వైద్యులు) మేకల రమేష్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కర్నాటి సుధాకర్ రెడ్డి కంటూ కృష్ణ నాగరాజు గ్రామీణ వైద్యులు శశిభూషణ్ రెడ్డి బిజెపి నాయకులు లక్కిరెడ్డి కృష్ణారెడ్డి మన్నే మోహన్ రావు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం డీడీల ను తక్షణమే సస్పెండ్ చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ పరిధిలో కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8 వతరగతి చదువుతున్న విద్యార్థి మరణానికి కారణమైన పాఠశాల హెచ్ఎం తో పాటు సరైన పరిశీలన చేయ లేనటువంటి జిల్లా అధికారినిడిడి లను తక్షణమే సస్పెండ్ చేయాలని పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నలుగురు విద్యార్థులు ఎటువంటి సమాచారం లేకుండా ఆశ్రమ పాఠశాల నుండి బయటకు ఎలా వచ్చారని వారు ప్రశ్నించారు. విద్యార్థులు బయటికి వెళ్లిన కొన్ని గంటలపాటు గుర్తించకుండా, పరిశీలన చేయకుండా నిర్లక్ష్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు ఉండడం మూలంగానే ఇలాంటి దుర్ఘటన జరిగి విద్యార్థి మరణానికి కారణం అయిందని వారు అన్నారు. విద్యార్థుల రక్షణ కోసం, విద్యార్థుల యోగక్షేమాలు కాపాడుతారని లక్షల రూపాయలు ప్రభుత్వం జీతభత్యాలు చెల్లిస్తుంటే పాఠశాల నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ప్రధానోపాధ్యాయులు మాత్రం బాధ్యతారాహిత్యంతో ఉంటూ విద్యార్థులు ఎటు పోతున్నారో కనీసం పరిశీలన చేయకుండా ఉండడంతో గిరిజన ఆశ్రమాలలో అనేక దుర్ఘటనలు జరుగుతున్నాయని దీనితో గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మరణించిన కొత్తపల్లి పాఠశాల విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ముసలి సతీష్ డిమాండ్ చేశారు. ప్రత్యేక పరిశీలనాధికారిగా నియమించబడిన.తక్షణమే ఐటీడీఏ పీవో చొరవ తీసుకొని విద్యార్థి మరణానికి కారణమైన హెచ్ఎం,డిడిలను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## నిరంతరం గా ఆదివాసులకు అన్నదానం చేస్తున్న లయన్ నీలి ప్రకాష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 141 వ వారం కార్యక్రమంలో భాగంగా.కీర్తిశేషులు ఇర్ప కృష్ణమూర్తి బుచ్చమ్మ ల జ్ఞాపకార్థం శ్రీమతి చీమల పిచ్చయ్య అనసూయ మరియు కుటుంబ సభ్యులు పంపిన వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా గుడ్డు భోజనాలు పెట్టడం జరిగింది. ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చే పేద ప్రజల ఆకలి తీర్చడమనే పుణ్యకార్యంను గత 141 వారాలుగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామని, ఇలానే ఇక ముందు కూడా దాతలు ముందుకు వచ్చి సహకరించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు వీర మోహన్, దొడ్డి రమణారావు, సూరిబాబు, ముమ్మనేని అరవింద్, కొంగూరు నర్సింహారావు,కొమరవరపు రవి, పున్నం రామకృష్ణ,పరిశుద్ధం, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండలానికి పది కిలోమీటర్లు రహదారులు దుర్భర పరిస్థితి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరుపల్లి నుండి చిన్న కోర్పోల్ రోడ్డు మార్గంలో గత ఐదు సంవత్సరాల నుండి సూరుపల్లి గ్రామానికి చెందిన సుమారు 10 ట్రాక్టర్లు వర్షాకాలం గ్రామానికి చెందిన పొలాలు దున్నడం కొరకు కేజీ వీల్స్ బిగించి ఇష్టారితీగ తిరగడం వలన రోడ్డు 90% శాతం నాశనం అయిపోయిందని దీనిపైన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే దాఖలాలు లేవని ఇప్పటికైనా తక్షణమే రోడ్లపై తిరుగుతున్న ట్రాక్టర్ల ఓనర్ల పైన చర్య తీసుకోవాలని చిన్న కొర్పోల్ గ్రామం కింద 8 తండాలు గ్రామ ప్రజలు వాహనదారులు తండా వాసులు కోరుతున్నారు అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా తుమ్మ కంప కమ్ముకొని వాహనదారులకు పలు సందర్భాలలో ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేదని వచ్చే నెల పండగలు ఉన్న నేపథ్యంలో తుమ్మకంప తొలగించాలని కోరుతున్నారుఅదేవిధంగా నాగారం నుండి ఫారెస్ట్ మీదుగా పాత తండా నుండి చిన్న కొర్పోల్ గ్రామం వరకు గత ప్రభుత్వం రోడ్డు సాంక్షన్ చేసిందని కాంట్రాక్టర్ కేవలం రెండు కిలోమీటర్ల వరకు కంకర వేసి వదిలేశారని ప్రభుత్వం మారింది ఈ ప్రాంతాన్ని పరిశీలించి పనులు చేపట్టాలని మూడు గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేస్తూ పనులు చేపట్టాలని కోరుతున్నారు అదేవిధంగాపెద్ద కొర్పోల్ చిన్న కోర్పోల్ మధ్యా వట్టివాగు పై బ్రిడ్జి కొరకు గత ప్రభుత్వం శంకుస్థాపన చేసి శిలాఫలకం వేసి వదిలేశారని వాగు నుండి రెండు గ్రామాల ప్రజలు 8 తండాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేవలం ఎలక్షన్ల ముందు ఆర్భాటం చేయడం ఎక్కడీ దక్కడే వదిలేయడం జరుగుతుందని30 సంవత్సరాల నుండి అదే పరిస్థితి ఎదుర్కొంటున్న ప్రజలు పండిన పంటలు మార్కెట్కు పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాహనదారులు కూలీలు రైతులు ప్రతి సంవత్సరం వర్షాకాలం నరకయాతన అనుభవిస్తున్నారని ప్రయాణ రవాణా సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు నాయకులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి వాగు పైన బ్రిడ్జి నిర్మాణ పలు రోడ్ల పనులు చేపట్టాలని కోరుతున్నారు

## దుర్గమ్మ గుడికి 50 వేల నీటి బోరును, మోటర్ వేయించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు





ప్రజా గొంతుక /కేసముద్రం/ ఆగస్టు/ 11

ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి,దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా అల్లం నాగేశ్వరావు గారి కుటుంబం పై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో బండారు దయాకర్,అల్లం గణేష్, మాజి వార్డ్ సభ్యుడు బలు నాయక్, బదవత్ సుమన్, గుగులోత్ వీరు,నరేష్, బదవత్ శ్రీను, బదవత్ వెంకన్న,సేవల్,బనోత్ శ్రీను,భీమా,మహేష్, జీవుల,భోజ్య, బద్రు, రావి,సీతారాం,కుమార్, సురేశ్, ప్రభూ, హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

## దేవమ్మ బస్తిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొలుకుల జైహింద్....



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీలో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన ఓడి బియ్యం తో ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ అమ్మవారి ఒడిబియ్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మహేందర్ గౌడ్, రాములు కిట్టు, సత్యరాజు,మైలారం రాజు, శ్రీకాంత్. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి చెన్నారెడ్డి నగర్ లో జరిగిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'నల్గొండ'కు జ్వరమొచ్చింది!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

తెలంగాణ వ్యాప్తంగా విషజ్వరాల బారిన పడిప్రజలు విలవిలలాడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఇటీవలముసురుతో కూడిన వర్షాలతో పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేయడంతో దోమల వ్యాప్తి పెరిగింది. దీంతో జిల్లాలో ఎక్కువగా డెంగ్యూ, చికున్గున్యా, మలేరియా,టైఫాయిడ్ ప్రబలుతున్నాయి. కీళ్లనొప్పులు, కాళ్లు,ఒంటినొప్పుల కారణంగా వందలాది మంది రోగులు నడవలేక అల్లాడుతున్నారు.ఈ ఏడాదిజనవరి నుంచి ఇప్పటివరకు 466 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి.



## నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిసరాల్లో పోలీసుల ఆంక్షలు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నాగార్జున సాగర్// నియోజక వర్గం//నల్లగొండ జిల్లా//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పర్యాటక కేంద్రంలో ఆదివారం సెలవు రోజు కావడంతో.పోటెత్తిన పర్యాటకులు.ఎక్కడేక్కడినుంచో సాగర్ అందాల్ని చూడటానికి పర్యాటకులు చాలామంది వస్తున్నారుముందు జాగ్రత్తగా.. మెయిన్ డ్యామ్, పవర్ హౌస్ పరిసరాల్లోకి అనుమతించని పోలీసులు.దీంతో చాలామంది పర్యాటకులు నిరాశ చెందుతున్నారు.

# చర్లగూడెం రిజర్వాయర్ తక్షణమే పూర్తి చేసి, భూ నిర్వాసితులకు నష్టపరిహారాన్ని చెల్లించాలి

నెలికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి




ప్రజా గొంతుక/మర్రిగూడ: ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గల సాగు తాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకాన్ని దాని కింద ఉన్న రిజర్వాయర్లు చర్లగూడెం రిజర్వాయర్ పూర్తి చేయాలని,భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నీలి కంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున సిపిఐ మర్రిగూడ మండలం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల తరబడి కరువుతో అలమటిస్తున్న బంగారం లాంటి భూములున్న సాగునీరు లేక మునుగోడు, దేవరకొండ నియోజకవర్గం వల సెల్లిపోతున్న గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యం మూలంగా ఈ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తికాలేదు ముఖ్యముగా 2015లో శంకుస్థాపన చేయబడిన రిజర్వాయర్ ఇంతవరకు పని పూర్తి చేయకపోగా భూ నిర్వాసితులకు కూడా పూర్తి నష్టపరియానని అందించడంలో గత ప్రభుత్వం విఫలమైనది. కాబట్టి ఈ సందర్భంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులను త్వరగా పూర్తిచేసి నిర్వాసితులకు కావలసిన నష్టపరిహారం కూడా తక్షణమే అందించాలని ఏదుల నుండి నీరు గ్రావిటీ ద్వారావచ్చే అవకాశం ఉన్నది. ప్రభుత్వం దీనిపైన స్పష్టత ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు రైతు భరోసా గాని, ఇందిరమ్మ ఇల్లు గాని, పెన్షన్ల పైన రేషన్ కార్డ్స్ ఇచ్చిన గ్యారెంటీలను ఎలాంటి పక్షవాతం లేకుండా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, మండల కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, ఎరుకల నిరంజన్,కళ్యాణ్,యాదగిరి రెడ్డి, కొండ్రెడ్డి గిరి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇసుకల మహేందర్, ఆకుల వెంకటరామ్, అయితపక్క హరి, అంజయ్య, కొట్టం మల్లేష్, అయితే గోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సీనియర్ నాయకులు మృతి



భౌతిక గాయానికి నివాళులర్పించిన పార్టీ జిల్లా నాయకులు
ప్రజాగొంతుక ఆగస్టు 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

దమ్మపేట మండల లింగాలపల్లి గ్రామంలో సున్నం పుల్లారావు భౌతిక గాయానికి పూలమాలతో నివాళులర్పించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్ల పుడి రాము,పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ లింగాలపల్లి గ్రామ సీనియర్ నాయకులు సున్నం పుల్లారావు.గత కొంతకాలంగా మాహమ్మరి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆదివారం నాడు తెల్లవారుజామున మరణించడం జరిగిందనీ.పుల్లారావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో గత 30 సంవత్సరాలుగా పార్టీ గ్రామ కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ గ్రామ ప్రజలను పోడు భూముల పోరాటం లో ముందుండి ప్రజలను నడిపినారని అన్నారు.పుల్లారావు మరణం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి,లింగాలపల్లి ప్రజలకు తీరనీలోటని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు.పుల్లారావు భౌతికగానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకనపల్లి ప్రభాకర్ తోడం దుర్గమ్మ మండల కార్యదర్శి కురుస ముత్యాలరావు,కల్లూరు డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్,పండూరి వీరబాబు,బండి ఆదినారాయణ,చాప ముత్యాలరావు, కారం సంధ్య వాడే గిరి తదితరులు పార్టీ జండా కప్పి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని,సానుభూతిని తెలియజేశారు.

## బాచుపల్లి బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మైనంపల్లి హన్మంత్ రావు లు ..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని బాచుపల్లి పోచమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల పండుగలో, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావ్ లతో కలిసి పాల్గొని, అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్, మైనంపల్లి హన్మంత్ రావు లను ఘనంగా సత్కరించారు. అమ్మ వారి చల్లని చూపు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నామ్మన్నారు. ఈ కార్యక్రమాల్లో కోలన్ రాజశేఖర్ రెడ్డి , కోలన్ క్రిష్ణా రెడ్డి , కోలన్ గోపాల్ రెడ్డి, కాసాని వీరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ విద్యార్థి మృతికి పాఠశాల సిబ్బంది బాధ్యత వహించాలి.(జి. ఎస్ . పి )పూనెం. వరప్రసాద్.

ప్రజా గొంతుకు ప్రతినిధి /చర్ల మండలం



కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతికి నిర్లక్ష్యం వహించిన సిబ్బంది సస్పెండ్ చేయాలి...ఆదివారం నాడు చర్ల మండలం కొయ్యురు గ్రామంలో జిఎస్పీ(జీ ఎస్ పి ) అత్యవసర సమావేశంలో జిఎస్పీ(జీ ఎస్ పి ) చర్ల మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పూనేం. వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న ఆదివాసి విద్యార్థి కుంజ దీపక్ మృతికి కారణం అయినటువంటి, ఆశ్రమ పాఠశాల సిబ్బంది భాద్యత వహించాలని అని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ వేలాది రూపాయలు వేతనాలు తీసుకుంటూ ఆదివాసి విద్యార్థి మృతికి కారణం అయ్యారని,ఆ సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఆశ్రమ పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఓ ఆదివాసి బిడ్డ మృతి చెందారని,ప్రభుత్వం కుంజ.దీపక్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి, కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ(ఐ టీ డి ఏ ) విద్యశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఈ మరణం సంభవించిందని, ప్రతినెల ఐటిడిఏ (ఐ టీ డి ఏ )పరిధిలోని ఆశ్రమ పాఠశాలలను అధికారులు సందర్శించాలని.ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కోరం. ముత్యాలు ,ఇర్ప. అరుణ్ ,సోడి. అనిల్ తదితరులు ఉన్నారు

## ఫుడ్ ఇన్స్పెక్టర్ ల మంటూ మోసం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖమ్మం నగరంలో నకిలీ ఫుడ్ ఇన్స్పెక్టర్ లు తయారు అయ్యారు. హైద్రాబాద్ నుండి వచ్చిన స్పషల్ అధికారుల మంటూ ఖమ్మం నగరంలో కొన్ని రెస్టారెంట్ లలో తనిఖీలు చేపట్టి వారి నుంచి వేలు, లక్షల్లో వసూలు చేస్తున్న గ్యాంగ్ ని ఖమ్మం నగరంలో పట్టుకున్న సంఘటన శుక్రవారం జరిగింది.తాము ఆహార తనిఖీ అధికారుల మంటూ ఖమ్మంలో హల్చల్ చేసిన ఫేక్ ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఖమ్మం నగరంలోని కింగ్ దర్బార్ హోటల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.కిచెన్ రూమ్ లోకి వెళ్లి కుళ్లిపోయిన మాంసం, కాలం చెల్లిన నిత్యావసర సరుకులు వినియోగిస్తున్నారంటూ హోటల్ యజమాని పై ఫైర్ అయ్యారు.ప్రజారోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని మండిపడుతూ ఒక దశలో హోటల్ యజమానిని మీ హోటల్ నిర్వహణలో లోపాలు ఉన్నాయని హైదరాబాద్ నుంచి తమను ఆకస్మిక విచారణ చేయమని తమకు ఆదేశాలు ఉన్నాయని బెదిరించారు.మరి రెస్టారెంట్ నిర్వాహకులను భయభ్రాంతులకు గురి చేసి వీడియోలు తీసినం అని చెప్పిన కేటుగాళ్లన్నారు. అరెస్టయిన నిందితులు గతంలోనూ ఇలాంటి దాడులకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.పట్టుబడిన నిందితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం %అఆ% సీతారాంపురం గ్రామానికి చెందిన గుగులోత్ మోహన్ రావ్, బానోత్ రామస్వామి, సపావత్ యువరాజ్, అజ్మీరా యువరాజ్ సింగ్ గా గుర్తించిన పోలీసులు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన....నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నాగార్జునసాగర్ నియోజకవర్గం//తిరుమలగిరి సాగర్//నల్గొండ జిల్లా//

నల్గొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి(సాగర్)మండల కేంద్రంలోశ్రీనివాస ఫంక్షన్ హాల్ నందుతిరుమలగిరి గ్రామ వాస్తవ్యులునాగేండ్ల అంజి రెడ్డి కుమారుడు.బ్రహ్మానంద రెడ్డి - అంజలి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఎమ్మెల్సీ తో పాటు.మాజీ ఎంపీపీలు ఆంగోతు భగవాన్ నాయక్,అల్లి పెద్దిరాజు యాదవ్, నిడమనూర్ మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు శాఘం రాఘవరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగేండ్ల వెంకటరెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి,పంచకట్టు కృష్ణారెడ్డి,కోటిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్య నగర్ అధ్యక్ష, కార్యదర్శులుగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన మహేష్, ఖలీల్..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ లను మర్యాదపూర్వకంగా కలిసిన అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ వరుసగా మూడవసారి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన మహేష్, ఖలీల్ లను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు వారధిగా ఉంటూ కాలనీలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, కోశాధికారి జె.రాజేష్, సలహాదారులు ప్రవీణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి.



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట టౌన్: ఈ నెల 18వ తారీఖున జరిగే సర్వాయి పాపన్న 374 వ జయంతి గ్రామ,గ్రామాన వాడవాడల ఘనంగా నిర్వహించాలని సర్వాయి పాపన్న కీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పూదరి విజయ్ పిలుపునిచ్చారు.జమ్మికుంట పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ బడుగు,బలహీనుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని అలాంటి వ్యక్తి జన్మదిన ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.రానున్న రోజుల్లో గీత కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వానికి తమ సమస్యలను తెలుపుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు మూటబోతుల దేవేందర్ గౌడ్,గౌడ సంఘం సీనియర్ నాయకులు బుర్ర నర్సయ్య గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్,మోతుకూరి శ్రీనివాస్ గౌడ్,దాసరి రామ్మూర్తి గౌడ్,దొమ్మటి రాజు గౌడ్,శ్రీపతి సురేష్ గౌడ్,పచ్చమట్ల మొగిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ బోనాలకు ఎమ్మెల్యే వివేకానంద..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని భౌరంపేట బంగారు మైసమ్మ బోనాల వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు, దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సర్గారి రంగారెడ్డి, పాక్స్ డైరెక్టర్ సత్తిరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భీం రెడ్డి, యాదయ్య గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: కోట మైసమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని నాగార్జునసాగర్ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో బోనాల పండుగను పురస్కరించుకొని కూరగాయల మార్కెట్ రోడ్ లో గల కోట మైసమ్మ దేవాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి చీర, రవిక ముడుపులు, గాజులు, సారే సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట మైసమ్మ అమ్మవారి దీవెనలతో ఈ సంవత్సరం వీస్తారంగా వర్షాలు కురిసి రైతులు పాడి పంటలతో తులతూగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు దండు రేణుక, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు రాజ్యాంగ లక్ష్యాల సాధన కోసం పని చేయాలి

శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం" 50 సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యమం బిబిటీఎస్ యుటిఎఫ్ ప్రస్థానం "సదస్సు ఆదివారం టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది . టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ . సోమయ్య అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు శాసనమండలి సభ్యులు అలుగు బెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీన చారిత్రక అవసరంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడినదని ,తదనంతరం అన్ని యాజమాన్యాల ,అన్ని క్యాడర్ల ను ఐక్యం చేసి సుదీర్ఘమైన పోరాటాలు ,నిరంతర ప్రాతినిధ్యాలు చేసి విద్యారంగంలో అనేక సమస్యలను పరిష్కరించడంలో నిక్కచ్చిగా ,నిజాయితీగా ప్రాతినిధ్యం చేసినదని, తత్ఫ లితంగా రీ గ్రూపింగ్ స్కేల్స్ సాధన ,అప్రెంటిస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు సాధన, అప్రెంటిస్ రద్దు, టైం స్కేల్ అమలు లాంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో యూటీఎఫ్ పెద్దన్న పాత్ర పోషించిందని ,యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి ఫలితంగా అనేక విద్యారంగ సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు ,యూటీఎఫ్ నిరంతరం హక్కులు ,బాధ్యతలు రెండు నేత్రాలుగా ఆశయాల సాధన కోసం పనిచేస్తున్నదని తెలిపారు .ప్రభుత్వాలు రాజ్యాంగ లక్ష్యాల కోసం పనిచేసినప్పుడు అందరికీ సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని ,నాణ్యమైన భోజనం అందించుటకై మధ్యాహ్న భోజన రేట్లను పెంచాలని ,మోడల్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు ,పదోన్నతులు జరిపేలా చూడాలని ,కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పేఅమలు చేయాలని కొత్త పిఆర్సి రిపోర్టును వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి, కే అరుణ భారతి ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సిహెచ్ వీరారెడ్డి, బి పాపిరెడ్డి, ఎం నాగేశ్వరరావు,బి ఆడం, వి రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ సాంబయ్య ,సభ్యులు సిహెచ్ రమేష్ ,అకాడమిక్ కమిటీ కన్వీనర్ ఆర్ శ్రీను ,సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీనివాస చారి ,సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి ఆనంద్ ,వివిధ మండలాల బాధ్యులు ఆర్ సత్యనారాయణ, సిహెచ్ సోమయ్య,పి కర్ణాకర్ రెడ్డి, వై సైదిరెడ్డి,ఏ సీనయ్య, ఎన్ సైదా, డి నరేందర్, ఎన్ వెంకటేశ్వర్లు ,బి రమేష్, కే శ్రీనయ్య, బి నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ తల్లి పండుగ బోనాలు

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

కేటీ అన్నారంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ముత్యాలమ్మ తల్లి పండుగ (బోనాలు) తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలంలోని కేటీ అన్నారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ తల్లి, పోతురాజు ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు కలిగి అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హెూమం, చండీ హెూమం, యాగం, మహా పూర్ణవతి, అత్యంత వైభవోపేతంగా కన్నులపండువగా నిర్వహించారు. గోమాత దర్శనం అనంతరం అన్నదానం గ్రామ ప్రజలకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, స్వామి నాయుడు, ఫారుక్, మాజీ సర్పంచ్ బైరెడ్డి భీమిరెడ్డి, గంధం సత్యనారాయణ, కరసాని వెంకట్ రెడ్డి, కోడిదెల శ్రీనివాస్ రెడ్డి, కోరెల్లి శరభా చారి, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

ప్రజా గొంతుక శేరిలింగంపల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆదివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టీ యు డబ్ల్యూ జె ) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తో సమావేశమై ఇళ్ల నిర్మాణం పై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లి లో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో 2023లో 1 ఎకరం భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో గల 1 ఎకరం భూమిని శేరిలింగంపల్లి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం నాటి రంగారెడ్డి కలెక్టర్ హరీష్ ప్రొసీడింగ్ నెంబర్ ఎల్ సీ 1/2533/2023ని 2023వ సంవత్సరం సెప్టెంబర్ 19వ తేదీన జారీ చేశారని, స్థానిక రెవెన్యూ అధికారులు సైతం సర్వే, పంచనామా నిర్వహించి స్థలాన్ని అప్పగించారని తెలిపారు. తమకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శేరిలింగంపల్లి టెంజు మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి.అమృత్ గౌడ్, ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్,ప్రెస్ క్లబ్, టెంజు నాయకులు, జర్నలిస్టులు జాయింట్ సెక్రెటరీ ఎల్లేష్, ఖదీర్, షకీల్ , కె. రాజు, రాజేష్ గౌడ్, అనిల్ కుమార్ ముదిరాజ్, క్రిష్ణా సాగర్ , శివ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి, హేమంత్ రెడ్డి, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్, సురేష్, రాజు, ఆనంద్ గౌడ్, సత్యం, రామకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్, రాజేష్, రాకేష్, భాస్కర్, అశోక్, కర్రబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ గెలిపేధ్యంగా పని చెయ్యాలి



బీజేపీ జిల్లా అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి వెంకటాపురం. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికలలో కన్నాయిగూడెం మండలంలో మెజారిటీ గ్రామ సర్పంచ్ లు గెలుస్తేనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పధకాలు నిరుపేదలైన ఆదివాసీ దళిత బహుజన వర్గాల వారికి అందే అవకాశం ఉన్నధాని అన్నారు ఈ సమావేశం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య జిల్లా కార్యదర్శి సురేష్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దుర్గం సమ్మక్క మండల ప్రధాన కార్యదర్శి ఆకుతోట మధుకర్ భద్రి మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు పనుగంటి సంగీత మండల దళిత మోర్చా అధ్యక్షులు సునార్కని లక్ష్మయ్య యువమోర్చ నాయకులు జనగాం ఆనంద్ సాగర్ దయాకర్ రాజేందర్ రాంబాబు శ్రీను నాయకులు గాండర్ల ఈశ్వర్ కావేరి శ్రీరామ్ సునార్కని ప్రవీణ్ కుమ్మరి హరిబాబు జనగాం రమేష్ కుమ్మరి నార్సింగారావు కలవచర్ల లాలయ్య

## నిరుద్యోగులు స్వయంకృషితో ఎదగాలి



జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుముల సునీల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: నిరుద్యోగులు స్వయంకృషితో ఎదగాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుముల సునీల్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్ లో నూతనంగా నిర్వాహకులు కుర్ర నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన లక్ష్మీ నరసింహ ట్రేడర్స్ ను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా స్వయంకృషితో ఎదగాలని ఆకాంక్షించారు. వ్యాపారంలో రాణించాలంటే వినియోగదారుల మన్ననలను పొందాలని వ్యాపారంలో వినియోగదారుల నుంచి ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి, నాగరాజు, సందీప్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కులు ఇంటికి చేరాలి



వనపర్తి :ప్రజా గొంతుక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ....

రూ.1,078,3500 నిధులకు సంబంధించి 525 చెక్కులను లబ్ధిదారులకు అందజేతఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యేఆర్థిక పరిస్థితులు బాగోలేక ఇబ్బందులు ఎదుర్కొని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ రాజ్యంలో ఆర్థిక సహాయం అందుతుందని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందించే ఈ సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను అందించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి సూచించారు ఆదివారం వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పథకాలన్న కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవాలన్న కమిషన్లు మాట్లాడుకునేవారని నేడు ఇందిరమ్మ రాజ్యంలో లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ప్రభుత్వమే ఇంటి వద్దకు చెక్కులను తీసుకువచ్చే అందజేస్తుందని ప్రజలు ఎవరు కూడా దళారుల మాటలునమ్మిమోసపోకూడదని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈకార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపి కిచ్చారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన....నల్గొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్స్ ఫోరం చైర్మన్ వర్ర వెంకటరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం//హాలియా

నల్గొండ జిల్లా:(11-8-2024)నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహా గార్డెన్ నందు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాలియా పట్టణ వాస్తవ్యులు.వర్కాల శ్రీనివాస్ రెడ్డి-పద్మ కుమారుడు.మహేందర్ రెడ్డి %ఛ% మహా లక్ష్మి రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.నల్గొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరంచైర్మన్, హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, హాలియా మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్ అన్నే పాక శ్రీనివాస్,కత్తి బ్రహ్మారెడ్డి,ఉర శ్రీకాంత్.తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేటలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీలలో టి యు డబ్ల్యూ జే (ఐ జేయు)రాష్ట్ర సభలు విజయవంతం చేయాలి

### టి యు డబ్ల్యూ జే (ఐ జేయు)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధం... %ఎ%9/2014) రాష్ట్ర సభలు ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీలలో సూర్యాపేటలో నిర్వహిస్తున్నట్లు టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోల నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు లు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. తమ యూనియన్ ఏర్పడిన 67 సంవత్సరాలుగా జర్నలిస్టుల పక్షాన అనేక సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ జర్నలిస్టుల హక్కులు, బాధ్యతలు కోసం పోరాటం చేస్తున్నామని చెప్పారు. సూర్యాపేటలో గతంలో ముఖ్యమంత్రులుగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి లను ఆహ్వానించి రాష్ట్ర మహాసభలను సూర్యాపేటలో జరిపిన ఘనత తమ యూనియన్ కు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు హయాంలో తొలిసారిగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ సౌకర్యం, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హయాంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించిన ఘనమైన పోరాట చరిత్ర ఐజేయు ది అన్నారు. మూడవసారి కూడా రాష్ట్ర యూనియన్ సభలను సూర్యాపేటలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈసారి కూడా రాష్ట్ర సభలను విజయవంతం చేయడానికి సహకారం అందించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, రెబ్బా విజయకుమార్, సిరికొండ సైదులు, కోశాధికారి తల్లాడ చందన్, ముషం హరి, దిశ ఉట్కూరి రవీందర్, ఫణి నాయుడు, వార్త శ్యాం కుమార్, దేవరశెట్టి వేణుమాధవ్, హెచ్ఎంటీవీ నాగరాజుగౌడ్, ఏబీఎన్ మల్లేష్ గౌడ్, గుడిపూరి రామకృష్ణ గౌడ్, జనార్ధన చారి, మధు, కొండ్లె కృష్ణయ్య, శిరం శెట్టి ఆనంద్, బొల్లెద్దు వెంకటరత్నం, ఉయ్యాల నరసయ్య గౌడ్, పల్లె మణి బాబు, నాగరాజు, రామకృష్ణ, నరేందర్, కొండా శ్రీనివాస్, తండు వెంకటేష్ గౌడ్, ప్రవీణ్, జహీర్, రమేష్, వాసా చంద్రశేఖర్, రామచంద్ర రాజు, కాటం గౌడ్, సుమన్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి....



వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని రోడ్డు నిర్మాణం, పనులను పెబ్బేరు శివారులో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పెబ్బేరు పర్యటనలో భాగంగా, పనులను పరిలించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో పెబ్బేరు పట్టణంలో కుడా రోడ్డు పనులను పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట వనపర్తి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ లు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు, టౌన్ ఉపధ్యక్షులు రజక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పుష్పా సినిమా ను బీట్ చేస్తున్న స్మగ్లర్లు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సినీమా సీన్లను తలపిస్తూ గంజాయ్ తరలిస్తున్న స్మగ్లర్లు పైన ఇసుకలోన గంజాయ్భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద ఇసుక ట్రాక్టర్ అడుగు భాగంలో గంజాయ్ ప్యాకెట్లను అమర్చి రవాణా చేస్తున్న వ్యక్తిని ఛేజ్ చేసి అడ్డుకున్న ఎక్సైజ్ పోలీసులుగోదావరి వంతెన వద్ద గల చెక్ పోస్ట్ వద్ద ట్రాక్టర్ ను వదిలేసి పరారైన స్మగ్లర్చింతూరు నుంచి గంజాయిని ట్రాక్టర్ క్రింది భాగంలో అమర్చి తెలంగాణలోకి గంజాయి రవాణా సాగిస్తున్న స్మగ్లర్లుట్రాక్టర్ ను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించి భారీ మొత్తంలో గంజాయ్ ని స్వాధినం చేసుకున్న పోలీసులు.గంజాయ్ స్మగ్లర్లపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా మారని స్మగ్లర్ల తీరు వినూత్న మార్గాల్లో ఆంధ్రా-ఒరిస్సా బార్డర్ నుంచి ఇతర రాష్ట్రాలకు గంజాయ్ రవాణా చేస్తున్న స్మగ్లర్లు

## సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా రాచమల్ల యాదగిరిని ఏకగ్రీవ ఎన్నిక



ఘనంగా సన్మానిచిన్న మండల కార్యదర్శి నర్రగిరి,ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు రాజేందర్ నగర్ /ఆగస్టు 11/ప్రజా గొంతుక

భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని ఓక్ హెూటల్లో శనివారం సమావేశం జరిగినది. ఈ సమావేశంలో శంషాబాద్ పట్టణానికి చెందిన రాచమల్ల యాదగిరిని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగినది, కావున సిపిఐ మండల్ పార్టీ తరపున మండల కార్యదర్శి నర్రగిరి,ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు సమక్షంలో యాదగిరివారిని ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ప్రతిక్షణం ప్రజల కోసం ప్రజా సమస్యలపై పార్టీ అభివృద్ధికై పాటుపడుతూ అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సమాజ సేవలో తుమ్మలూరు యువకులు

ప్రజాగొతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 11 చిక్కిరి. శ్రీకాంత్

తుమ్మలూరు గ్రామ యువకులు, విద్యార్థులు తమవంతు బాధ్యతగా ఆదివారం రోజు స్వచ్ఛ తుమ్మలూరు కార్యక్రమం చెప్పటం జరిగింది.గ్రామంలోని అంగన్వాడీ-2 కేంద్రంలో పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటడం జరిగింది.అలాగే అంగన్వాడీ బిల్డింగ్ కి గ్రామ యువకులు పెయింటింగ్ వేసి చూడటానికి ఆహ్లాదం కలిగించేలా చేయటం జరిగింది.గ్రామ యువకుడు యాదగిరి స్నేహితులతో కలిసి పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుపుతూ ఈరోజు ఈ కార్యక్రమం చెప్పటం జరిగిందన్నారు.తుమ్మలూరు గ్రామంలో ఇకనుండి ప్రతి నెలలో ఒకసారి ఈ స్వచ్ఛ తుమ్మలూరు కార్యక్రమాన్ని యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.గ్రామంలోని బడులు, గుడిలు మరియు ఇతర ప్రాంతాలలో స్వచ్ఛ తుమ్మలూరు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామంలోని ప్రజలకి పరిశుభ్రత పట్ల అహగాహనా కల్పిస్తామన్నారు.గ్రామ యువత ఇలాంటి సామజిక కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామంలోని పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకుడు యాదగిరితో పాటు గట్టగల్ల.శ్రీను, ప్రవీణ్, అబ్రార్, సాయిబాబా, సాయిద్, సాజీద్, నవసాయి మరియు ఇతర గ్రామ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు పై గుంతలు పూడ్చిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు

ప్రజా గొంతుక ఆగస్టు 11 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలంలో మూకమామిడి గ్రామ పంచాయితీ సెంటర్ లో చాలా రోజులుగా కురిసిన వర్షాలకు పెద్ద పెద్ద గుత్తలు పడటంతో వాటిని ఎవరూ పట్టించుకోకపోవడం,పంచాయితీ అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో మూకమామిడి పంచాయతీ సెంటర్ వరకు వచ్చే ఆర్టీసీ బస్సు కూడా రాకుండా ఆగిపోవడంతో ఆదివారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ కమిటి ఆధ్వర్యంలో మట్టిని తోలించి గుంతలను పూడ్చి ప్రజలకు మరియు వాహనాదారుల ఇబ్బందులు తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్,పార్టీ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ మండల కమిటీ సభ్యులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు గ్రామ నాయకులు పైదా కోటేష్ పాయ ముత్తయ్య,ఫబ్బు శ్రీను,దేవల్ల దాసు,షేక్ ఇబ్రహీం,జంపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## గొల్లూరు గ్రామంలో బోనాల వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 11 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం మండల పరిధిలోని గొల్లూర్ గ్రామంలో బోనాల ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలుసబితా ఇంద్రారెడ్డి. సబితమ్మ మాట్లాడుతూ :- తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ లు మంత్రి రాజేష్,బండారి లింగం,దీప్లాల్,కాడమోని ప్రభాకర్,విద్యాకర్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి





ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 11 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం మండలంలో పలు వివాహా శుభకార్యాలలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ లు మంత్రి రాజేష్,బండారి లింగం,దీప్లాల్,కాడమోని ప్రభాకర్ గారు,విద్యాకర్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ కల్గాలి



టేకుమమట్లలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్యాలమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆదివారం పాల్గొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మాట్లాడారు. బోనాల పండుగ రాష్ట్ర వ్యాప్తంగా సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఆలయ నిర్వాణ కమిటీ ఆధ్వర్యంలో యాగం, చండీయాగం, హెూమం, పూర్ణాహుతి, నిర్వహించారు. అనంతరం అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీను, పిల్లల రమేష్ నాయుడు, ఫారూఖ్, ఆలయ నిర్వాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ టి డి పి అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ స్వగ్రామమైన వంకామామిడి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణమహెూత్సవం సందర్భంగా జంగయ్య శోభారాణి దంపతుల ఆహ్వానం మేరకు టిడిపి నాయకులు నల్ల పర్వతాలు యాదవ్. గుమ్మడి అంజిరెడ్డి వర్కల వెంకటేష్ గౌడ్ పోలోజు గోవిందా చారి సిలివేరు రాజు కొండ జయేందర్ కొండ మల్లేష్ కొండ రవి సుంకరి సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి

ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తికి నిధులుకేటాయించాలి
/సిపిఐ జాతీయ సమితి సభ్యులు మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ ,మునుగోడు దేవరకొండ నియోజకవర్గాల్లోని కరువు ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు త్రాగునీరు అందించేందుకు చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేసి 3 లక్షల 61 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చౌటుప్పల్ లోని సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జీవో నెంబర్ 107 విడుదల చేసి 11-06-2015 తేదీన చర్లగూడెం వద్ద అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల పరిధిలోని సుమారు 3 లక్షల 41 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే విధంగా సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టరాంపల్లి , చర్లగూడెం, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నాయని కానీ ఈ పథకానికి నేటికీ గత ప్రభుత్వం డి.పి.ఆర్. ను ఆమోదించలేదని తెలిపారు. పర్యావరణ అనుమతులు సైతం పొందలేదన్నారు. దీంతో ఈ ప్రాజెక్టు విషయమై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉన్నదని తెలిపారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన ఏదుల్లా రిజర్వాయర్ నుండి రోజుకు 0.5 టీఎంసీల చొప్పున 60 రోజుల పాటు 30 టీఎంసీలు నీటిని తీసుకునే విధంగా డి.పి.ఆర్. ఆమోదించాలని పర్యావరణ అనుమతులు పొందాలని ప్రభుత్వాన్ని కోరారు. డిండి ఎత్తిపోతల పథకం ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి చేసేందుకు అవసరమైనన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లాలో సుమారు 3 లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు వందల గ్రామాలకు త్రాగునీరు ఇచ్చే శ్రీశైలం సొరంగం పనులు పూర్తి చేసేందుకు గత ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం వలన నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. ఇంకా 9.5 కిలోమీటర్లు సొరంగం తవ్వాల్సి ఉందని ఈ బడ్జెట్లో కేటాయించిన 800 కోట్లు సరిపోవని అన్నారు. పూర్తి నిధులు ఇచ్చి త్వరితగతిన పూర్తి చేయుటకు పర్యవేక్షణ కమిటీని వేయాలని కోరారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టులపై పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలోనైనా ఫ్లోరిడ్ పీడత కరువు, కాటకాలతో ఉన్న నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడానికి డిండి ఎత్తిపోతల పథకం ,శ్రీశైల సొరంగ మార్గాన్ని తక్షణమే పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ ఏఐటీయూసీ జాతీయ నాయకుడు ఉజ్జిని రత్నాకర్ రావు సిపిఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి సిపిఐ నాయకులు బద్దుల సుధాకర్ రొండి నరసింహ బోయ మంకులు టంగుటూరి రాములు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో వైరల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండండి..

గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టండి. మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని,గ్రామాల్లో నీటి సరఫరా చేసే ట్యాంకులు, మినరల్ వాటర్ ప్లాంట్ ల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టండి. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి. గ్రామాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఓలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి ప్రణవ్ సూచన.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



వర్షాకాలం సందర్భంగా గ్రామాలలో డెంగ్యూ,మలేరియా లాంటి వైరల్ జ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఆ భాధ్యత ఆయా మండలాల ఎంపిడిఓలు తీసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.జమ్మికుంట,హుజురాబాద్ మున్సిపల్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కోరారు.ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాల్లో చెత్త,నీరు నిల్వఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా గ్రామాల్లో పారిశుధ్యంపై ఎంపిడిఓలు ఆయా శాఖల అధికారులతో సమన్వయపరుస్తూ ప్రత్యేక దృష్టి పెట్టాలని,మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని,గ్రామాల్లో నీటి సరఫరా చేసే ట్యాంకులను, మినరల్ వాటర్ ప్లాంట్ లను శుభ్రంగా ఉంచుకోవాలనీ ప్రణవ్ సూచించారు.వీలైనంత వరకు ప్రజలకు అవగాహన కల్పించేలా చేయాలనీ కోరారు.వర్షాకాలం ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం పట్ల అందరికీ అవగాహనపరచాలని దీన్ని సక్రమంగా అమలు చేస్తే వైరల్ జ్వరాల నుండి తప్పించుకోవచ్చని సూచన చేశారు.

## దేవాలయ ద్వజస్థంభ ప్రతిష్టాపనకు ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు కేయం ప్రతాప్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ లోవీరాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ హాజరయి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ పురాతనమైన వీరాంజనేయస్వామి దేవాలయంలో గజ స్తంభాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభదాయకమన్నారు. నందా నగర్ వాసులకు చుట్టుపక్కల ఉన్న బస్తీ వాసులకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు హరిబాబు, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, సంక్షేమ సంఘం అధ్యక్షులు బూడిద కార్తీక్ గౌడ్, శంకర్, దాసు, బాబుమియా, కృష్ణ,సురేష్, సాయి కిరణ్ గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్,భాగ్య,లక్ష్మీ,ప్రభ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వాకిటి పద్మ అనంతరెడ్డి
వలిగొండ ఆగస్టు 10 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని అరూరు గ్రామానికి చెందిన పుర్మ. కృష్ణ. అకాల మరణం చెందడం పట్ల దిగ్భంతి వ్యక్తం చేస్తూ. వలిగొండ మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి వారి పార్థివ దేహం పై పుష్పగుచ్ఛము పెట్టి నివాళులర్పించారు. అలాగే 10.000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ మాజీ ఉపసర్పంచ్ చుక్క ముత్యాలు. పరమేష్ .రేఖ మచ్చగిరి
మహేష్. దామర అంజయ్య. మర్రి. ముత్యాలు మహేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక



ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ముత్యాలమ్మ తల్లి పండుగ బోనాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో ముత్యాలమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చౌట కాశీం జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చౌట కాశీం పుట్టినరోజు అదివారం వివిధ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశన్న యాదవ్,అంతటి మల్లేష్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పి.ఎ విష్ణు, రాజమౌళి,అనిల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 13న ఛలో హైదరాబాద్



ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీనీ విజయవంతం చేద్దాం...
కుల్కచర్ల, దోమ మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం...
30సం"రాల దండోరా పోరాటం విజయాన్ని చేరుకున్న సందర్భంగా గ్రామ గ్రామం నుంచి దండై కదలండి
ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున్ మాదిగ సమక్షంలో మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ,సీనియర్ నాయకులు వెంకట్ రాములు మాదిగ,ఎల్లయ్య, వెంకటయ్య,బిచ్చన్న,రవి కుమార్ ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీనీ విజయవంతం చేద్దాం అని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30సం"రాల దండోరా పోరాటం విజయాన్ని చేరుకున్న సందర్భంగా గ్రామ గ్రామం నుంచి దండై కదలి మంద కృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలికి ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీనీ విజయవంతం చేద్దాని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల నాయకులు బైడ్ల వెంకటేష్,శ్రీకాంత్ మాదిగ,సాయి కుమార్,ప్రశాంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## నేటి పాలకులు కులం,మతం పేరుతో చిచ్చు పెడుతున్నారు

టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- కులం పేరుతో..మతం పేరుతో నేటి పాలకులు చిచ్చు పెడుతున్నారని టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ అన్నారు. నెహ్రూ%శా%ఇందిరమ్మ ల చరిత్ర వక్రీకరించి పనిలో కొందరు ఉన్నారని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమ వ్యతిరేకుల%శా%ఇవ్వాల దేశాన్ని పాలిస్తున్నారని అన్నారు. కులం పేరుతో.. మతం పేరుతో నేటి పాలకులు చిచ్చు పెడుతున్నారన్నారు. బ్రిటిష్ వాళ్ళ మాదిరిగానే%శా% ఈనాటి పాలకులు కులం..మతం..వర్గాల మధ్య చిచ్చుపెడుతున్నారని టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ మండిపడ్డారు. అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. అందుకే జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ అని తెలిపారు.గాంధీ కలలు కన్న రాజ్యం కోసం రాహుల్ గాంధీ.. అహింసా మార్గంలో పయనిస్తున్నారన్నారు. ఆస్తులు ప్రజల కోసం ధారాదత్తం చేసిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబంది అన్నారు. అలాంటి గాంధీ కుటుంబం పై కుట్రలు చేస్తుంది మోడీ ప్రభుత్వం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ చిత్రపటం.. కరెన్సీ నోటు మీద లేకుండా చేసే కుట్ర కూడా చేసింది బీజేపీ అని ఆరోపించారు. మోడీ పాలన అంతమొందించడానికి రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని మండిపడ్డారు. గాంధీ కుటుంబం రాజకీయంగా లేకుండా చేయాలని చూశారు.. కానీ ప్రజలు ప్రతిపక్ష నాయకుడి గా కూర్చోబెట్టారన్నారు. ఇవాళ ప్రతిపక్ష నాయకుడిగా కూర్చోపెట్టిన ప్రజలు.. వచ్చే ఎన్నికలలో ప్రధానిగా కుర్చోపెట్టబోతున్నారని టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ అన్నారు.

# బీజేవైఎం నేషనల్ జనరల్ సెక్రెటరికి ఘన స్వాగతం

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వాగతం పలికిన రాష్ట్ర బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్‌లి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరంగాయాత్ర స్వతంత్రబిసమరయోధుల విగ్రహాల శుభ్రత కార్యక్రమం ఆదివారం సంగారెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా బీజేవైఎం నేషనల్ జనరల్ సెక్రెటరీ రోహిత్ చాహల్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర,భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లాలో ప్రవేశపెట్టిన "హర్ ఘర్ తిరంగ యాత్ర" బైక్ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం నేషనల్ జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌహన్ హాజరవుతున్న నేపథ్యంలో ఆయనను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్, బీజేవైఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ సురేంద్ర శర్మ చేవెళ్ల బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తేల్లి అనంతరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు వైభవ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మచ్చేందర్ రెడ్డి, పెద్దల కృష్ణ, దామోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ... హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేపట్టారన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంట్లో జాతీయజెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. అందరు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా అధ్యకులు గోదావరి పాల్గొన్నారు, ఈ సందర్బంగా మాట్లాడుతూ జండా వందనం కార్యక్రమని ఒక్క పండుగల నిర్వహించుకోవాలి అన్ని, ప్రతి ఇంటిపై జాతీయ జండాను ఎగారావేశాలి అన్ని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప అధ్యక్షులు చితరంజాన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు రాంబాబు, సంతోష్,నారిన్ పండే, అనిల్ , తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంతకాల సేకరణ అనే మహా యజ్ఞంలో భాగస్వామ్యం కావాలి

సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి
ప్రజా గొంతుక జూలపల్లి ప్రతినిధి :




మండల కేంద్రంలో జూలపల్లి స్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి యాదవ్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ,, జూలపల్లి స్టేట్ హైవే సాధన కోసం సంతకాల సేకరణను చేపట్టడం జరిగిందని జూలపల్లి మండలంలో కొనరావుపేట గ్రామంలో ఆగస్టు 14 బుధవారం రోజున సంతకాల సేకరణను మొదలుపెడుతున్నట్టుగా తెలియజేస్తూ పార్టీలకతీతంగా, కుల మతాలకతీతంగా, వర్గాలకు అతీతంగా జూలపల్లి మండల అభివృద్ధికై అందరూ అంకితభావంతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గతంలో డబుల్ రోడ్డు కోసం జూలపల్లి మండల మహిళా మణుల పాత్ర ఎంతో ఉందని డబుల్ రోడ్డు కోసం చేసిన పాదయాత్రలో నాతో పాటు పెద్దపల్లి వరకు నడిచి కలెక్టర్ కి మండలంలో డబుల్ రోడ్డు లేని కారణంగా పడుతున్న అవస్థల గురించి నాతో పాటు వివరిస్తూ నేను ఆమరణ నిరాహార దీక్ష మొదలుపెట్టిన రోజున కూడ నా వెంబడి జూలపల్లీ వీర వనితలు వెంబడుండి కూర్చోవడం జరిగిందని తెలుపుతూ డబుల్ రోడ్డుకు సహకరించిన అందరికీ మరొక్కసారి కృతజ్ఞతలు తెలియపరుస్తూ అందరి భాగస్వామ్యం ఉందని, ప్రత్యేకంగా అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి వెంకట్రావుపల్లి గ్రామం ఈ నిర్మాణంలో భాగస్వామ్యం అవడం లేదు దానికి సంబంధించిన ప్రపోజల్స్ కాచాపూర్ నుండి తురకల మద్దికుంట మీదుగా వెళ్లే క్రమంలో అప్పటి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి వివరిస్తూ వారు అప్పటి రోడ్డు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి తో మాట్లాడితే వారు ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ ఉంటేనే దీనిని మళ్లీ వెంకట్రావుపల్లి గ్రామం పెట్టడానికి వస్తుందని తెలియజేయడంతో మరల మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోటి నేను కొందరు నాయకులతో హరీష్ రావు ని కలిసి ఉన్న వాస్తవ విషయాన్ని వివరిస్తూ వెంకట్రావుపల్లి నుంచి డబుల్ రోడ్డు వచ్చే విధంగా ప్రయత్నిస్తూ దాని సాంక్షన్ చేయించుకోవడం జరిగిందని తెలియపరుస్తున్నానన్నారు. దీనిని కొందరు స్వీకరించకపోవచ్చు కానీ విమర్శించవద్దని కోరుతూ, వాస్తవాలను జూలపల్లి మండల ప్రజలు గ్రహించాలని ప్రతి పనిలో అందరి భాగస్వామ్యం ఉంటుందని అలా ఉండాలని కోరడమైనది. జూలపల్లి మండల అభివృద్ధికి అందరి పాత్ర ఉండాలని జూలపల్లి మండల అభివృద్ధికై అందరం పోటీ తత్వంతో ప్రయత్నం చేయాలని మన ముందున్న అభివృద్ధికి సంబంధించిన అతి పెద్ద కార్యక్రమమని ఒక యజ్ఞం లాగా స్టేట్ హైవే ను సాధించాలని అప్పుడే మండలంలో ఉన్న గ్రామాలు సుభిక్షమయి జూలపల్లి గ్రామాలలో వెలుగు కాంతులు నిండుతాయని ఇట్టి కార్యక్రమానికి అందరూ భాగస్వామ్యమై సంతకాల సేకరణను విజయవంతం చేస్తారని ఆశీస్తూ ఈ సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తయిన వెంటనే. మండలంలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులందరి స్టేట్ హైవే సాధన కోసం వారి లేఖలను కూడ జతపరుస్తూ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి అందరి భాగస్వామ్యంతో అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులందరూ సంతకాల సేకరణ అనే మహా యజ్ఞంలో భాగస్వామ్యం అవుతూ పాల్గొనాలని ప్రత్యేకంగా కోరుతున్నానన్నారు.

## పద్మశాలీలంతా ఐక్యంగా తనను గెలిపించేందుకు కృషి చేయాలి

సూర్యాపేట పబ్లిక్ క్లబ్ పద్మశాలీల ఆత్మీయ సమావేశంలో
రాష్ట్ర పద్మశాలిల సంఘం ఎన్నికల అభ్యర్థి వల్లకాటి రాజకుమార్ పిలుపు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పద్మశాలీలత ఐక్యంగా ఉండి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని రాష్ట్ర పద్మాశాలీల సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాష్ట్ర అభ్యర్థి వల్లకాటి రాజకుమార్ అన్నారు. పట్టణంలోని స్థానిక పబ్లిక్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షునిగా పోటీ చేస్తున్న వల్లకాటి రాజకుమార్ కి మద్దతుగా పద్మశాలి కుల బంధువుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశం పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు, రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న వల్లకాటి రాజకుమార్ హాజరైయ్యారు. జిల్లా అధ్యక్షులు అప్ప%శీ% శ్రీనివాసరావు మాట్లాడుతూ స్నేహశీలి మృదు స్వభావి తన కుటుంబ బాధ్యతలు పూర్తిగా తీరి పద్మశాలి సమాజానికి నిరంతరం సేవ చేసి,చేనేత కార్మికులకు అండగా ఉండి మన అభివృద్ధికి మన సంక్షేమానికి మన సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి కృషి చేసే వ్యక్తి, సేవా బావం కలిగిన వ్యక్తి వల్లకటి రాజ్ కుమార్ ని సూర్యాపేట జిల్లా సంఘం పూర్తిగా మద్దతు తెలిపి బలపరుస్తున్నామని అన్నారు. సూర్యాపేట జిల్లాలో పద్మశాలి కుల బంధువులందరూ ఈనెల 18వ తేదీన జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లో రెండో నెంబర్ లో ఉన్న మగ్గం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు వేముల వీరేశం మాట్లాడుతూ వల్లకాటి రాజకుమార్ ని తెలంగాణ రాష్ట్రంలోని 25 జిల్లాల అధ్యక్షులు బలపరిచిన అభ్యర్థి అని వారు సామాజిక సేవ నిరంతరం చేనేత కార్మికుల సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి కాబట్టి వారిని మనము గెలిపించుకున్నట్లయితే మన సంఘం అభివృద్ధి చెందుతామని మన నేత కార్మికుల సమస్యలు తీరుతాయని అన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న వల్లకాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ నాకు కుటుంబ బాధ్యతలన్నీ ఆర్థికంగా స్థిరపడి ఉన్నాను మీ యొక్క సేవలో నిరంతరం ఉండి మీకు ఎల్లవేల అందుబాటులో ఉంటానని సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు. మీరందరూ నన్ను బలపరిచి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శిలు చలమల్ల నరసింహ,, యెల్లె సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు రాములు, పట్టణ అధ్యక్షులు యలగ%శీ%దుల సుదర్శన్ జిల్లా నాయకులు ముషం నరసింహ కొంగరి నరసింహరావు, మిరియాల గోపాలకృష్ణ, మిట్ట కోల యుగంధర్, చిలువేరు నరసింహారావు, కనుకుంట్ల శారదా దేవి, పొన్నంవెంకన్న, సంగిశెట్టి గోపాల్, చిన్నం వీరమల్లు తదితరులు పాల్గొన్నారు

# పిఈటీ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ బాలుర జూనియర్ కళాశాలలో పిఈటీగా పనిచేస్తూ గత నెల 15 న గుండెపోటుతో మృతి చెందిన షేక్ జావిద్ కుటుంబ సభ్యులకు 1,90,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం భార్య కౌసర్ కు, కుటుంబ సభ్యులకు అందజేశారు. నల్లగొండ జిల్లా ఆర్ఎల్ సి విష్ణుమూర్తి, ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్,పీఈటీ ల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీ గురుకులాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు,కళాశాల సిబ్బంది, తెలంగాణ పీఈటీల సంఘం ఆధ్వర్యంలో ఈ మొత్తాన్ని సేకరించారు.ఆదివారం ఆర్ ఎల్ సి విష్ణుమూర్తి, ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్ లు కుటుంబ సభ్యులను పరామర్శించి నగదు,చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ షేక్ సయ్యద్ మియా,పిఈటీ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిమీద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలి



దేశభక్తిని ప్రతి ఒక్కరు చాటాలి: రామకోటి రామరాజు
ప్రజా గొంతుక గజ్వేల్

స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న ప్రతి ఒక్కరు జాతీయ జెండాలను ఎగరావేయాలని జాతీయ జెండాలను ఆదివారం నాడు ఆవిష్కరించి పిలుపునిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచ్చటైన మన మూడు రంగులంజెండాను మన ఇంటి పై ఎగరవేసి ప్రతి ఒక్కరు కూడ దేశభక్తి చాటాలన్నారు. ప్రతి వ్యక్తిలోనూ దేశభక్తి ఉప్పొంగాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశం అన్నారు. సర్వ మతాలకు మన దేశం పుట్టినిల్లు అన్నారు. ఈ నెల 13నుండి 15వరకు ప్రతి ఇంటి పై త్రివర్ణ పతకాన్ని ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అమృత క్లినిక్ అధినేత వేములవాడ కనకచారి, రాజకుమార్, భాస్కర్, మల్లేశం, లక్ష్మీ నర్సయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భీరన్న స్వామి దేవాలయ భూమి పూజలో పాల్గొన్న దాసరి ఉష



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

ఓదెల మండలం అబ్బిడిపల్లి గ్రామం లో భీరన్న ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గొల్ల కూర్మ గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిచిన కార్యక్రమం లో పాల్గొన్న పెద్దపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉషఆలయ నిర్మాణానికి భూమి దాతలు జింకరి రవీందర్ స్వరూప. ఉష భూమి పూజ కార్యక్రమం శుభ ముహూర్తంలో గ్రామస్తులందరితో మరియు బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి గుడి ప్రారంభించడానికి నిర్మాణ కార్యక్రమం సంతోషంగా నిర్వహించి భూమి విరాళ దాతలకు శాలువలతో సత్కరించి ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ యూత్ ఓదెల మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,గూడెం మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్ల స్వామి, అబ్బిడిపల్లి మాజీ సర్పంచ్ ఓజ్జే శ్రీనివాస్ , తండా మాజీ సర్పంచ్ వస్రం నాయక్, బయమ్మపల్లి యూత్ అధ్యక్షుడు మద్దూరి కుమారస్వామీ,నాంసంపల్లి యూత్ అధ్యక్షుడు ఈరవోని నాగరాజ్ బండ నిఖిల్ కుమార్ యాదవ్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ట్రయిల్ రన్ విజయ వంతం





మంత్రులు ఉత్తమ్ తుమ్మల పొంగులేటి ఎమ్మెల్యే జారే
ప్రజా గొంతుక ఆగస్టు 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలంలో వికే రామవరం,కమలాపురం లో ఏర్పాటుచేసిన పంపు హౌస్ లను ప్రారంభించిన భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,టీ జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు. ముందుగా హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రులను జిల్లా మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప గచ్చం అంద చేసి స్వాగతం పలికారు. అనంతరం ఉత్తంకుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు స్విచ్ ఆన్ చేసి మోటర్లు ప్రారంభించడం జరిగింది. అనంతరం కమలాపురం ఫేస్ నెంబర్ 3 లో మోటర్లను ప్రారంభించారు. అనంతరం అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేసుకుని రైతుకు నీరు అందించాలనీ,రైతు కోసం నాడు చేసింది నేడు చేసేది కాంగ్రెస్ పార్టీ నే అని,దేశంలోనే తెలంగాణలో జరిగిన రుణమాఫీ చరిత్రత్మకమైనదని కొనియాడారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక పథకాలు రూపకల్పన జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ జిల్లా ఎస్పీ వి రోహిత్ రాజ్ జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. కుడ కుడ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,ఒకటో వార్డు కౌన్సిలర్ వేముల కొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలతో మమేకమైనప్పుడే అధికారులకు గుర్తింపు



పరకాల ఏసిపి కిషోర్ కుమార్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 11/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో
ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. శాయంపేట పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వర్తించిన గొట్టిముక్కుల రమేష్ ఉద్యోగ విరమణ సన్మాన సభ ఆదివారం ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎసిపి కిషోర్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ తప్పదని అన్నారు. ప్రజలతో కలిసి మెలిసి పని చేసినప్పుడే ఉద్యోగస్తులను ప్రజలు చిరస్థాయిలో గుర్తుంచుకుంటారని అన్నారు. హెూంగార్డుగా రమేష్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రమేష్ దంపతులను పూలమాలలు, శాలువ, మెమొంటోలతో సత్కరించారు. శాయంపేట పోలీస్ స్టేషన్ నుండి ఇటీవల బదిలీపై వెళ్లిన ఏఎస్ఐ శైలజ, హెడ్ కానిస్టేబుల్ స్వామినాయక్ లను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట, పరకాల సిఐలు పి. రంజిత్ రావు, క్రాంతి కుమార్, శాయంపేట, దామెర ఎస్ఐలు ప్రమోద్ కుమార్, అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పిస్తూ నిర్వహించుకునే వేడుక బోనాల పండుగ



ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ..ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లో నిర్వహించిన బోనాల వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, గాజుల సుజాత, రవి కిరణ్, బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ , చంద్రగిరి సతీష్, దశరథ్, సాంబశివరెడ్డి, క్రిష్ణ, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టు పనుల పై సమీక్షా సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మునుగోడు, దేవరకొండ నియోజకవర్గం సాగునీటి ప్రాజెక్టు పనులపై సమీక్షా సమావేశానికి విచ్చేసిన నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి గారు, మునుగోడు టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్న చర్లగూడెం భూమి నిర్వాసితులు కోసం ల్యాండ్ వెరిఫికేషన్ అతి తొందరలో నిర్వాసితులకు స్థలం ఆల్టర్నేట్ చేయాలని ప్రాజెక్టు అతి తొందరలో పనులు పూర్తి చేయాలని సమావేశం జరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మర్రిగూడెం మండలం మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాదగోని శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రెటరీ బేత వెంకటేష్, పాల్గొనడం జరిగింది

# ప్రముఖ జర్నలిస్టు యోగి ఆత్మహత్య చాలా బాధాకరం

ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాలి
జనగామ హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



ప్రముఖ జర్నలిస్టు యోగి వారి కుమార్తె ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అని జనగామ హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా అన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం గురించి జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని,ప్రజలు చేసిన ప్రతి ఉద్యమ కార్యక్రమంలో పోలీసుల లాఠీ దెబ్బలు తగిలిన ఎండనక,వాననక ప్రజల్లో చొచ్చుకపోయి తెలంగాణ ఉద్యమ ప్రతి కార్యక్రమాన్ని గల్లి నుండి ఢిల్లీ వరకు తెలిసేలా వారి వారి కలంతో,వారి గళంతో ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయ మిత్రులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధనకై ఎంతో కృషి చేశారన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా వారి స్థితిగతులు,ఆర్థిక పరిస్థితులు అంతంత గానే ఉన్నాయి. ఎవరికి చెప్పకలేని ఏమి చేయాలో తెలియని పరిస్థితులలో ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇలా ఒక జర్నలిస్టు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ఇప్పుడున్న ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల గురించి ఒక ప్రత్యేకమైన పథకాలు అమలుపరచాలి. వారికి పక్కా ఇల్లును కట్టించి జర్నలిస్టును ఆర్థికంగా ఆదుకోవాలని,వారు కూడా ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రత్యేకమైన ప్రణాళిక సిద్ధం చేసి వారు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేకమైన చొరవ చూపాలని మహమ్మద్ యాకుబ్ పాషా కోరారు.

## తెలంగాణా స్టేట్ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ ని కలిసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శి కర్క నాగరాజు



ప్రజా గొంతుక హైదరాబాద్

ఇటీవల తెలంగాణా స్టేట్ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవిభాధ్యతలు చేపట్టిన పీజేఆర్ శిష్యులు జెరిపేటి జైపాల్ ని మసాబ్ ట్యాంక్ లో ఉన్న వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు. అనంతరం మాట్లాడుతూ జైపాల్ నాయకత్వంలో కార్పొరేషన్ బలోపేతం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సదామహేష్, జి. శ్రీనివాస్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...





ప్రజా గొంతుక జూలపల్లి ప్రతినిధి :

జూలపల్లి మండలం తేలు కుంట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల లో 1993-94 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించినారు 30 ఏళ్ల తర్వాత ఒకచోట చేరుకొని ఆనాడు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులుమల్లారెడ్డి. వైకుంఠం. తిరుపతయ్య. రంగస్వామి. లను ఘనంగా సన్మానించారు. మరియు వీరి స్నేహితులలో తాజా మాజీ జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ ను వారి స్నేహితులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి స్నేహితులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం లో పలు ఓదెల,మడక , కనాగర్తి, గ్రామంలో మాడక గ్రామానికి చెందిన నేదురు రాజ కొమురయ్య, కనగర్తి గ్రామం భగత్ సింగ్ నాగర్ లో మాతంగి పోచమల్లు,ఓదెల గ్రామం కు చెందిన గడ్డం రాజయ్య ,మరణించడం జరిగింది. వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ ఓదెల మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు నోముల ఇంద్రారెడ్డి, బండ నిఖిల్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గొర్ల కుమార్, ఓదెల గ్రామ శాఖ అధ్యక్షుడు పోలోజు రమేష్,తూడి సంపత్, బోయ సాదయ్య,నేదురు రాజయ్య తూడిసదయ్య, ఆముదల అరుణ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ నిర్వహించిన.. ఏఎస్సై.సుధాకర్

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:**

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం పోత్కపల్లి శివారు లో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై , ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని,వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఏఎస్ఐ. సుధాకర్ తో పాటు కానిస్టేబుల్ అశోక్. శివ.మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**ఆర్టీసీ బస్సులో జర్నలిస్టులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**మృతి చెందిన జర్నలిస్టు యోగి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**ప్రజా గొంతుకప్రతినిధి/జనగామ(ఆగస్టు 11) :**



జర్నలిస్ట్ యోగి రెడ్డి,వారి కుమార్తె ఆద్య రెడ్డి మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తున్న డిజిటల్ మీడియా సభ్యులు.

వరంగల్ లో ఆర్టీసీ బస్సు ఎక్కి జనగామ కు వస్తున్న జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన డ్రైవర్,కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని జనగామ డిజిటల్ మీడియా అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో జనగామ డిజిటల్ మీడియా అసోసియేషన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్ పాలమాకుల జితేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి 4 వ స్తంభంగా ఉండి పని చేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజుల క్రితం వరంగల్లో ఆర్టిసి బస్సు ఎక్కిన కొందరు జర్నలిస్టులపై ఆ బస్సు డ్రైవర్ కండక్టర్లు దురుసుగా ప్రవర్తించి,అవమానించిన వారిపై శాఖా పరమైన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనగామలో ఓ జర్నలిస్టు చనిపోగా అంతిమ యాత్రలో పాల్గొనడానికి వస్తున్న జర్నలిస్టులను బస్సు దిగమని అవమానించడం దారుణం అన్నారు. దురుసుగా ప్రవర్తించిన డ్రైవర్ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని మరొకసారి ఇలాంటి సంఘటనలతో పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఆయా రంగాలలో నెలకొన్న సమస్యలను జర్నలిస్టులు ప్రజల దృష్టికి తీసుకు వస్తున్నప్పుడు కొందరు ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్నారని వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం వరంగల్లో మరణించిన జర్నలిస్ట్ యోగి అతని కూతురు ఆద్య మరణం పట్ల జనగామ డిజిటల్ మీడియా అసోసియేషన్ సభ్యులు రెండు నిమిషాలు మౌనంపాటించి శ్రద్ధాంజలి ఘటించారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ రిపోర్టర్లు బత్తిని అశోక్,చీల కిరణ్ కుమార్,గుడికందుల కృష్ణ, వీరస్వామి,లక్ష్మారెడ్డి,ఓంకార్,రవి, అఫ్రోజ్,క్రాంతి కుమార్,ఉపేందర్,ప్రవీణ్, బాలు,నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు గుట్టపై ఆయ్య విగ్రహం

**చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి**



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

తమిళనాడులో పూజలందుకుంటున్న " అయ్య " లేదా అయ్యనార్ , గతంలో తెలంగాణలోనూ పూజించబడినట్లు , అయ్యకు ఆలయాలు కూడా ఉన్నాయని తన పరిశోధనలో వెల్లడైందనీ చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామ శివారులో రామలింగేశ్వర స్వామి గుట్టపై రాష్ట్రకూటుల కాలంలో పూజించబడిన "అయ్యనర్ " దేవుని విగ్రహమును గుర్తించారు. తెలంగాణ చరిత్రలోనే అత్యంత అరుదైన ఈ విగ్రహం రాష్ట్రకూట పాలకుల కాలం నాటిదని తెలిపారు. పశ్చిమ ముఖ ద్వారం ఉన్న రామలింగేశ్వర ఆలయం అనేక ప్రత్యేకతలను కలిగి ఉంది. ధ్వంసమైన బౌద్ధ ఆయక స్తంభములోని ఒక ముక్క శివలింగంగా పూజించబడుతున్నది. రెండు శిలా శాసనాలు బయట ఉండగా పరిష్కరించబడని మరో రెండు శాసనాలు ఉన్నాయి. ప్రత్యేకంగా కనిపించె బ్రహ్మ విగ్రహం పైభాగాన గోడకు ఒక శాసనం, ఆలయం లోపల స్తంభానికి మరొక శాసనము ఉన్నాయి. ఆలయం యొక్క ఉత్తర , దక్షిణంలో ఉన్న కిటికీలకు ద్వార పాలకులు ఉండడం ఇక్కడే కనిపిస్తుంది. ఇక్కడి నందితో పాటు ఆలయం ముందు మహిషాసుర మర్ధిని విగ్రహం మరొక ప్రత్యేకత.



## యూత్ అధ్యక్షుడిగా ఎద్దు హరీష్ ను గెలిపించుకుందాం

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



14-08-2024 రోజున జరగబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్ష పదవికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధినాయకత్వం బలపరిచిన ఎద్దు హరీష్ గెలుపు కోసం , బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో పడమటి కేశ్వాపూర్, బసిరెడ్డిపల్లి , బోన కొల్లూరు గ్రామాలలో, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షుల తో కలిసి, కార్యకర్తలను నాయకులను కలిసి సన్నాహక సమావేశం, ఏర్పాటు చేశారు. మండల యూత్ అధ్యక్షుడిగా ఎద్దు హరీష్ ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులందరూ పాల్గొని, హరీష్ గెలుపు కోసం కృషి చేస్తామని, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ పనిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ,జంగిటి విద్యనాథ్, మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఆరుగొండ పరశు రాములు,జ్యోతి భాస్కర్,కాయిత గణేష్, గ్రామ అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి , నిమ్మ సంజీవరెడ్డి, నిమ్మ బాల్ రెడ్డి, ఎర్రోళ్ల నర్సింలు, ఇమ్మడి తిరుపతి రెడ్డి, బాలినే రాజేష్, చెవుల రాజేష్ పొన్నం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

